నవభూమి
www.navabhoomi.in
5 | విజయవాడ
శుక్రవారం
08, ఆగస్టు,2025

# కలెక్టర్లతో సిఎస్ వీడియో సమావేశం

**అనంతపురము, ఆగస్టు 07 నవభూమి బ్యూరో :**స్వర్ణ ఆంధ్ర పి-4 ఫౌండేషన్, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు, ముఖ్యమైన ప్రాజెక్టులకు సంబంధించిన భూ సంబంధిత అంశాలు, జిల్లా స్థాయి లాజిస్టిక్ ప్రణాళికలు, జిల్లాల్లో పిపిపి విధానంలో ప్రాజెక్టులు, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, డాక్యుమెంట్ అప్లోడ్ ఏజెంట్ స్పేస్ తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంబంధిత శాఖల కార్యదర్శులు, రాష్ట్ర ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్, పరిశ్రమల శాఖ కార్యదర్శి డా.ఎన్. యువరాజ్,ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్,ఆర్థిక శాఖ కార్యదర్శి వినయ్ చంద్,ఏపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్,సిఇఓ ఎంఎస్ఎంఇ విశ్వ,ప్రణాళికా శాఖ జెఎస్ అనంత శంకర్ తదితరులతో కలిసి పాల్గొని జిల్లా కలెక్టర్లతో వర్చువల్ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేయగా అనంతపురము జిల్లా కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ నుండి జిల్లా ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ, డిఎంహెచ్ఓ ఈ.బి దేవి, డిఆర్డిఏ పిడి తదితర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జోగన్నపాలెం సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు డాక్టర్ పసుమర్తి మధుబాబు జన్మదిన వేడుకలు





**దెందులూరు ఆగస్టు 7 నవభూమి :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రెండవసారి జోగన్నపాలెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులుగా ఎంపికైన డాక్టర్ పసుమర్తి మధుబాబు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా కనుల పండుగగా జోగన్నపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ తెలుగు యువత దెందులూరు మండల అధ్యక్షులు ఏనుగు రామకృష్ణ, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దాల దయానందరాజు, సర్పంచ్ పసుమర్తి రాజేశ్వరి, ప్రభాకర్ రావు పంచాయతీ కార్యదర్శి, బ్యాంకు కార్యదర్శి బ్యాంకు సిబ్బంది ఆధ్వర్యంలో డాక్టర్ పసుమర్తి మధు భారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ జోగన్నపాలెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు డాక్టర్ పసుమర్తి మధుబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రామారావు గూడెం మేదినరావుపాలెం జోగన్నపాలెం, గంగన్నగూడెం గాలాయగూడెం శ్రీరామవరం తదితర గ్రామాల నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని డాక్టర్ మధుబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

# నామినేట్ పోస్టుల్లో తన పేరు పరిశీలనలోకి తీసుకోండి

**మంత్రి నారా లోకేష్‌ను కోరిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాజీ చైర్మన్ కొక్కిరిగడ్డ**





**దెందులూరు ఆగస్టు 7 నవభూమి:**తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమానికి పార్టీ ప్రారంభం నుండి ఇప్పటివరకు పార్టీ ఆదేశాలను తూచ తప్పకుండా పదవులతో సంబంధం లేకుండా కూటమి అభివృద్ధి సంక్షేమానికి పార్టీ అధిష్టానం ఆదేశాను ప్రకారం ఎవరికి టికెట్ ఇచ్చినా పార్టీ కోసమే పనిచేశానని తెలియజేసిన పార్టీ సీనియర్ నాయకులు, చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు ఏపీ విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కోరారు. నామినేటెడ్ పోస్టుల్లో తనకు ప్రాధాన్యత ఇవ్వాలని చింతలపూడి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి సంక్షేమానికి నిరంతరం పనిచేశారని తనకు టికెట్ కేటాయించకపోయిన ఇచ్చిన వారిని గెలిపించడంలో కీలకపాత్ర పోషించారని ఏలూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ గెలుపులో తన వంతు పాత్ర పోషించాలని ఎప్పటికీ పార్టీ విధేయుడు గానే ఉంటారని అవకాశం ఉన్నప్పుడు తనకు తప్పనిసరిగా నామినేట్ పోస్టులు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి నారా లోకేష్ కు చింతలపూడి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కొక్కిరిగాడు జయరాజు నారా లోకేష్ కు వివరించారు. తప్పనిసరిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని లోకేష్ తెలిపారని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు తెలిపారు

# ద్వారకతిరుమల సొసైటీ బ్యాంక్ చైర్మన్‌గా ఎన్నికైన పొలిన శ్రీనివాసరావు

**దెందులూరు ఆగస్టు 7 నవభూమి :**ద్వారకాతిరుమల సొసైటి సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులుగా తిమ్మాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పోలినశ్రీనివాసరావు కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు .గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సమక్షం.లో. స్వీట్ పంచుకుని వారి సంతోషాన్ని పంచుకున్నారు , ద్వారకతిరుమల సొసైటీ ఏర్పడినపప్పటినుంచిమాగ్రామానికి.మొదటి సారి చైర్మన్ అవకాశం కల్పించిన గోపాలపురంనియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటివెంకటరాజుకి, ముఖ్యమంత్రివర్యులు నారాచంద్రబాబునాయుడుగారికి గ్రామ పార్టీ తరఫున, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, సొసైటీ చైర్మన్ల శ్రీనివాసరావు ,వారికి వచ్చిన అవకాశాన్ని , సక్రమంగా నిర్వర్తించి రైతులందరికీ, మేలు చేయాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు ,నీటి సంఘం అధ్యక్షులు ఆచంట సోమకేశవరావు ,మాజీఎంపీపీ ఏపూరిదాలయ్య సీనియర్ నాయకులు గరిమెళ్ళ రాంబాబు ,ఆచంట సత్యనారాయణ ,కానుమిల్లి విష్ణు ,కొయ్యలమూడి రాంబాబు , బోళ్ళ సత్యనారాయణ ,ఘంట రాజు, ఆచంట దుర్గారావు,గ్రామపార్టీ యువత వసంత ,శేఖర్ ,రాంబాబు,శ్రీను, కిషోర్ తదితరులు పాల్గొన్నారు



# పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలే మొదటి టీకా

- ◆ తల్లి పాలతోనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యం ◆ ప్రపంచ తల్లి పాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న
- ◆ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**అనంతపురం ఆగస్టు 07 నవభూమి :**పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలే సంపూర్ణ ఆరోగ్యానికి మొదటి టీకా అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా పుట్టపర్తిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఐ సి డి ఎస్ పి డి శ్రీదేవి ఆర్డిఓ సువర్ణ తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లి పాలతోనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి ముర్రుపాలు ఇచ్చినప్పుడే ఆ బిడ్డకు భవిష్యత్తులో ఎలాంటి రోగాలు దరి చేరవని ,అందుకే ప్రతి బిడ్డకు తల్లి ముర్రుపాలే మొదటి టీకా గా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. రాష్ట్రంలో కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మంచి వసతులు కలిగి ఉండి ఎంతో అనుభవం కలిగిన ప్రభుత్వ వైద్యులు సిబ్బంది ఉన్నారని మన ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎంతో మంచి వైద్యం కూడా అందుతోందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర కోరారు. అదేవిధంగా గ్రామాల్లో ఉన్న గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ప్రసవ సమయంలో బిడ్డ, తల్లి ఆరోగ్యం కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం గర్భిణీ మహిళలు ప్రసవ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రుల్లో చక్కని వైద్య చికిత్సలు పొందాలని ఎమ్మెల్యే సూచించారు . పుట్టపర్తి ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా మహిళల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులు, ఐసిడిఎస్ అంగన్వాడి మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పార్కుల ఏర్పాటుతో ప్రజలకు
# మానసిక ఉల్లాసాన్ని ,ప్రశాంతతను కలిగిస్తాయి

◆ ప్రశాంత వాతావరణానికి ప్రసిద్ధిగాంచిన ప్రాంతం పుట్టపర్తి ◆ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**అనంతపురం ఆగస్టు 07 నవభూమి :** ప్రజల మానసిక ఉల్లాసానికి ప్రశాంతతకు పార్కులు ఎంతో దోహదపడతాయని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని చిత్రావతి చెక్ డ్యాం పరివాహక సమీపంలో జాయ్ లూకాస్ జువెలరీ కంపెనీ సహకారంతో కోటి 20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసే పార్కు నిర్మాణానికి గురువారం సత్య సాయి సెంట్రల్ కమిటీ సభ్యులు ఆర్జే రత్నాకర్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లి సింధూర మాట్లాడుతూ పుట్టపర్తి అభివృద్ధికి తాను ఈ పుణ్యక్షేత్రానికి తొలి మహిళా ఎమ్మెల్యేగా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం శ్రీ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆశీస్సులే ప్రధాన కారణమన్నారు. తాను పుట్టి పెరిగింది కేరళ అయితే అక్కడ ఉన్న సుపరిచయాలతో కేరళకు చెందిన జాయ్ లుక్కాస్ జ్యువెలరీ కంపెనీ ప్రతినిధులు సత్యసాయి బాబా ఆశీస్సులతో పుట్టపర్తి అభివృధికి రూ కోటి 20 లక్షలతో పుడా పార్కుల అభివృద్ధికి ముందుకు వచ్చి భాగస్వాములు కావడం ఎంతో అభినందించిన విషయమన్నారు. ఆ సంస్థ చైర్మన్ జాయ్ , ఆ సంస్థ ప్రతినిధులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్మాణ పనులను రెండు మాసాల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ ప్రాంత వాసులు కూడా సత్యసాయి బాబా ఆశీస్సులతో పుట్టపర్తి అభివృద్ధికి తమ వంతుగా ఎంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పట్టణ అభివృద్ధికి భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.అభివృద్ధిలో పుట్టపర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు తన శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ పార్కులు నిర్మాణం పూర్తయితే పుట్టపర్తి పట్టణంలోని చిన్నపిల్లలకు పెద్దలకు మహిళలకు మంచి వాతావరణం నెలకొని ఎంతో ప్రశాంతతను ఉల్లాసాన్ని కలిగించే విధంగా పార్కులు దోహదపడతాయని పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించాలని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే వారు స్పందించి సత్యసాయి బాబా 100 వ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ కూటమి ప్రభుత్వం వెంటనే ప్రత్యేక జీవోను విడుదల చేస్తూ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరిక మేరకు జారీచేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే పల్లె సింధూర చిన్న వయసులోనే అత్యంత అద్భుతంగా అసెంబ్లీలో రాష్ట్ర ప్రజల సమస్యల పైన మహనీయుల ఖ్యాతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పుట్టపర్తి ఎమ్మెల్యేను మాజీమంత్రి ప్రత్యేకంగా అభినందించారు.పుట్టపర్తి అభివృద్ధిలో పల్లె కుటుంబం వేరు పుట్టపర్తి వేరు కాదని మాజీ మంత్రి స్పష్టం చేశారు. 2014 నుంచి 2019 వరకు కొనసాగిన టిడిపి ప్రభుత్వ హయాంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో పుట్టపర్తిచిత్రావతి నదిపై రూ.15 కోట్ల చెక్ డాం నిర్మాణాన్ని చేపట్టినట్లు గుర్తు చేశారు ఈ చిత్రావతి నది పరివాహక ప్రాంతాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలనే ఆశయంతో ముందుకు వెళ్తామని తెలిపారు. పుట్టపర్తి లో పార్కుల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన కేరళ చెందిన జాయ్ లుకాస్ జువెలరీ కంపెనీ యాజమాన్యానికి పుట్టపర్తి ప్రజల తరఫున ఎమ్మెల్యే తరపున మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా నవంబర్ మాసంలో జరిగే సత్య సాయిబాబా 100వ జయంతోఉత్సవాలకు సత్య సాయి ట్రస్టు సహకారంతో ఆ ట్రస్టు సెంట్రల్ సభ్యులు ఆర్జే రత్నాకర్ ప్రత్యేక కృషితో పుట్టపర్తి పోలీసులకు త్వరలో రూ.1కోటి 10 లక్షల వ్యయంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు సత్య సాయి ట్రస్టు ముందుకు వచ్చినట్లు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. సత్యసాయి ట్రస్టు సభ్యులకు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరఫున మరియు కూటమి ప్రభుత్వం తరఫున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులకు , సెంటర్ సభ్యులు ఆర్జే రత్నాకర్ కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాయ్ లుకాస్ కంపెనీ ప్రతినిధి జోయి మాథ్యూ మాట్లాడుతూ, పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సహకారంతో పుట్టపర్తి అభివృద్ధికి జాయిన్ లూస్ కంపెనీ భాగస్వాములు కావడం మా పూర్వజన్మ సుకృతమని అన్నారు. సత్య సాయి నడయాడిన ఈ ప్రాంతం అభివృద్ధికి తమ వంతు సాయం అందించడం ఆ దేవుడు మాకు ఇచ్చిన వరం అన్నారు. ఇలాంటి అవకాశాన్ని మేము దేవుడు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నట్లు జాయ్ లుకాస్ కంపెనీ ప్రతినిధి జోయి మాథ్యూ వెల్లడించారు.

## లక్ష్మీపురం ఎంఆర్సీకాలనీలో
# జనసేన జండా స్థూపం ఆవిష్కరణ

**దెందులూరు ఆగస్టు 7 నవభూమి :** దెందులూరు నియోజకవర్గం- లక్ష్మీపురం ఎం ఆర్ సి కాలనీలో కొఠారు ఆదిశేషు ఆధ్వర్యంలో జనసేనా జెండా స్థూపం ఆవిష్కరణ: జరిగింది. దెందులూరు నియోజకవర్గ నాయకులు కొఠారు ఆదిశేషు ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండా స్థూప ఆవిష్కరణలి మహోత్సవం పండగ వాతావరణం లో వైభవంగా జరిగింది. 7వ మైలు వద్ద జనసేన నాయకులు బాణాసంచా కాల్చి ఘన స్వాగతం పలికి,అక్కడ నుంచి భారీ ఊరేగింపుగా జనసేన శ్రేణుల బైక్ ర్యాలీతో దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు,కొఠారు లక్ష్మి లు బయలుదేరి వెళ్లారు.మార్గమధ్యంలో జనసేన పార్టీ శ్రేణులు,ప్రజలు కొఠారు ఆదిశేషు కు అడుగడుగునా నీరాజనాలు పలికి హారతులు ఇచ్చారు,శాలువాలతో ఘనంగా సత్కరించి పూలదండలు వేశారు. అనంతరం కొఠారు ఆదిశేషు, కొఠారు లక్ష్మి లు జనసేన శ్రేణుల మధ్య జనసేన పార్టీ జెండా స్థూపాన్ని ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం కొఠారు ఆదిశేషు మాట్లాడుతూలి జనసేన పార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు ఆయన అడుగుజాడల్లో దెందులూరు నియోజకవర్గంలో గ్రామ గ్రామాన జనసేన స్థూపాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలో సుపరిపాలన అందుతుంది అంటే అది పవన్ కళ్యాణ్ గారి వలనే అని ఈ తుప్పుపట్టిన రాజకీయ వ్యవస్థను సంస్కరించిన ఘనత ఆయనదే అని ఆయన నాయకత్వంలో పనిచెయ్యడం తమ అందరికీ దక్కిన గొప్ప వరంగా భావిస్తున్నామని ముందు ముందు పార్టీ బలోపేతానికి పూర్తిస్థాయిలో చర్యలు చేపడతామని ఆయన వ్యక్తం చేసారు%"%దెందులూరు నియోజకవర్గం లో ఎటువంటి సమస్యలు ఉన్న 24 గంటల్లో పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ సీ కాలనీ నాయకులు మరీదు కిరణ్,నల్లా రాధాకృష్ణ,నల్లా రాము,వంగా శ్రీకాంత్,నల్లా జనార్ధన్,గంటా సన్నిబాబు,పైడిముక్కల మహేష్,గుర్రాల వెంకటరమణ,వీరమహిళ వేముల ఝాన్సీ, మరియు పెదవేగి మండల జనసేన నాయకులు తిరుపతి వాసు,భొట్ల భుజంగరావు,బొల్లా నాగేంద్ర,మట్టా వేంకటేశ్వర రావు,మట్టా రంగబాబు,దెందులూరు మండల నాయకులు పూజారి సీతారామ్,పూజారి మల్లేశ్వరరావు,పరసా వెంకట ధర్మతేజ,ముత్యాల రాంకీ,కూశెట్టి ఏసుబాబు,తోట రామకృష్ణ,పెదపాడు మండల నాయకులు కోటగిరి సుధాకర్,పల్నాటి సాగర్,చనపతి కిషోర్,ఏలూరు రూరల్ మండల నాయకులు ఆవాల రాజు,ఇప్పిలి రవి మరియు స్థానిక కూటమి నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# తల్లిపాలు బిడ్డకు అమృతం సిడిపిఓ అనురాధ

**ప్రపంచ వారోత్సవాలు సందర్భంగా నగరంలో భారీ ర్యాలీ**





**అనంతపురం ఆగస్టు 07 నవభూమి :**అనంతపురం అర్బన్ ఐసిడిఎస్ ఆఫీస్ దగ్గర నుంచి సిడిపిఓ అనురాధ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ర్యాలీ నిర్వహించడం జరిగింది. నాలుగు సెక్టార్ల సూపర్వైజర్లు అంగన్వాడి వర్కర్స్ ఈ ర్యాలీలో పాల్గొన్నారు. తల్లిపాలు ముద్దు డబ్బా పాలు వద్దు తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష తల్లిపాలు బిడ్డకు తొలి టీకా వంటిది తల్లిపాలు బిడ్డకు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని బిడ్డకు ఆరు నెలలు పూర్తి అయ్యేవరకు తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని స్లోగన్స్ ఇస్తూ ప్ల కార్డులను పట్టుకొని ప్రదర్శించారు. బిడ్డకు తల్లిపాలు ఒక వరమని తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని బిడ్డ శారీరక మానసిక ఎదుగుదలకు అవసరమైన క్రొవ్వులు పిండి పదార్థాలు ప్రోటీన్లు విటమిన్లు వంటి పోషకాలు అన్ని సమతూకంలో ఉంటాయి. కాన్పు తర్వాత మొదటి రెండు మూడు రోజులు వచ్చే ముర్రుపాలు చాలా ముఖ్యమైనవి ఐదు రోజుల వరకు పాలు కాస్త పల్చగా ఉన్నప్పటికీ వాటిలో కొవ్వులు లాక్టోసు బాగా ఉంటాయి ఇవి బిడ్డకు మరింత శక్తిని ఇస్తాయి. రెండు వారాల తర్వాత తల్లిపాలలో 90 శాతం నీరు 8 శాతం పిండి పదార్థాలు క్రొవ్వులు ప్రోటీన్లు రెండు శాతం ఖనిజాలు విటమిన్లు ఉంటాయి అని తెలియజేశారు. బిడ్డకు తల్లిపాలకు మించిన ఆహారం మరొకటి లేదు అని తెలియజేశారు. ప్రతి అంగన్వాడి కేంద్రం నందు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి సి డిపి ఓ అనురాధ వివరించారు.

# బాధితులకుకోటి రూపాయల చెక్కు అందజేసిన.ఎస్పీ




**ఒంగోలు నవభూమి న్యూస్:**రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబులు బాల ఉగ్ర కుటుంబానికి రూ. కోటి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్. దామోదర్, ఐపీఎస్., మరణించిన పోలీస్ కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుంది :జిల్లా ఎస్పీ ఒంగోలు: ప్రకాశం జిల్లా దొనకొండ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన కానిస్టేబుల్ యస్.బాల ఉగ్ర (జి.నెం.2656)తేదీ:02.02.2025 న చిలకలూరి పేట జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఈ సంఘటనకు సంబంధించి కానిస్టేబుల్ కుటుంబానికి కందుకూరులోని స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా పోలీస్ శాలరీ ప్యాకేజి (ఆక్సిడెంటల్ డెత్ బెనిఫిట్స్) ద్వారా మంజూరైన రూ.కోటి రూపాయలు చెక్కును జిల్లా ఎస్పీ గారు యస్.బాల ఉగ్ర సతీమణి మంజులాదేవికి మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్. దామోదర్, ఐపీఎస్., మాట్లాడుతూ, అంకితభావంతో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని కోల్పోవడం పోలీస్ శాఖకు తీరనిలోటుని పేర్కొన్నారు. వారి కుటుంబాలకు పోలీస్ శాఖ అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. బాల ఉగ్ర గారి కుమారులు నేహంత్ (11 సం), జైనిథ్ (8 సం) ల విద్యాభవిష్యత్తుపై

# అనారోగ్యంతో మృతి చెందిన కంబదూరు హెడ్ కానిస్టేబుల్‌కు అంత్యక్రియలు

**అనంతపురం ఆగస్టు 07 నవభూమి:** అనారోగ్యంతో మృతి చెందిన కంబదూరు హెడ్ కానిస్టేబుల్ రమేష్ మృతదేహానికి ఈరోజు అనంతపురంలో అంత్యక్రియలు నిర్వహించారు. గత కొన్నాళ్లుగా ఇతను అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నిన్న ఇతను అనంతపురంలో చనిపోయాడు. ఈ మృతదేహాన్ని స్థానిక కళ్యాణదుర్గం రోడ్డులోని ఆయన నివాసంలో సందర్శనార్థం ఉంచారు. ఈరోజు స్థానిక ఆరవ రోడ్డులోని శ్మశానవాటికలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ రమేష్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియల కోసం ప్రభుత్వం తరుపున ఎస్పీ ఒక లక్ష రూపాయలు మృతుడి భార్య రామలక్ష్మికి అందజేయించారు. ఈ అంత్యక్రియలు కార్యక్రమంలో కళ్యాణదుర్గం రూరల్ సి.ఐ నీలకంఠ, ఎస్సై లోకేష్, కంబదూరు ఏఎస్సై ఓబుళపతి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, లక్ష్మినారాయణ, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు, బ్యాచిమేట్లు, కంబదూరు పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పివికెకె ఐటీ సివిల్ విద్యార్థులకు ప్లేస్మెంట్లు



**అనంతపురం ఆగస్టు 07 నవభూమి :** హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ప్రముఖ వాటర్‌ప్రూఫింగ్ సేవల సంస్థ శ్రీ సాయి రక్షా ఎంటర్‌ప్రైజెస్ ఎస్ ఎస్ ఆర్ ఈ తుది సంవత్సరం సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను స్మైక్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో పివికెకె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురం క్యాంపస్‌లో నిర్వహించింది. నిర్మాణ రంగంలో నాణ్యత నిర్వహణ మరియు క్లయింట్లకు మెరుగైన సేవలందించడంపై దృష్టిసారించిన ఈ సంస్థ, టెక్నికల్ రౌండ్, హెచ్‌ఆర్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం రూ.3 లక్షల ప్యాకేజ్ అందించింది. ఈ డ్రైవ్‌లో మొత్తం 3 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిని క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్లుగా హైదరాబాదులోని తమ సంస్థ విభాగంలో నియమిస్తారు. ఎంపికైనవారు: 1. ఈ. షౌకత్ అలీ 2. కె. బాలాజీ 3. కె. విశ్వాస్ ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డా. పల్లె కిషోర్ , ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు , యాజమాన్య ప్రతినిధి కే. శ్రీకాంత్ రెడ్డి , సంస్థ మేనేజర్ సుమన్ రెడ్డి, ఏ వో డా. మనోహర్ రెడ్డి, సివిల్ విభాగాధిపతి రాజేష్ , అధ్యాపకులు ఫయాజ్ పాల్గొని ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## జిల్లా బీసీ ప్రజా సంక్షేమ అధ్యక్షునిగా ప్రముఖ న్యాయవాది

### జిల్లా బీసీ ప్రజా సంక్షేమ అధ్యక్షునిగా బైగాని రంగారావు ఎంపిక



**దెందులూరు ఆగస్టు 7 నవభూమి :** ఏలూరు జిల్లా బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ప్రముఖ న్యాయవాది బైగాని రంగారావును నియమించినట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షులు గూడూరి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదవేగి మండలం విజయరాయి గ్రామానికి చెందిన బైగాని రంగారావును ఏలూరు జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడంలో ప్రముఖుల పాత్ర ఉందని ఆయన అన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా ఎంపికైన బైగాని రంగారావు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు విటల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ గౌడ సేవా సమితి చైర్మన్ బి బాలకృష్ణ, చలమాల శ్రీనివాసరావు, మాదు గంగాధర రావు, తాళం సురేష్, ఆరేపల్లి శ్రీనివాసరావు, వీరంకి అయ్యప్ప స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు బిఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు





**దెందులూరు ఆగస్టు 7 నవభూమి :** దెందులూరు అంగన్వాడీ సెక్టార్ సూపర్వైజర్ చిట్టమ్మ ఆధ్వర్యంలో దెందులూరు నుపాటి వీధి అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు పై అవగాహన కార్యక్రమం మరియు లిర్యాలీలి నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులు , కరెస్పాండెంట్ సుగిశెట్టి నూకరాజు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నది ఈ వారోత్సవాలు ఉద్దేశం. తల్లిపాలతో బిడ్డకు లిప్రోటీన్‌లి అంది లిమెదడులి వికసిస్తుంది అని వివరించారు .ముఖ్యంగా ఈ కార్యక్రమాన్ని గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా తల్లి ,బిడ్డకు పాలిచ్చే పద్ధతులు ,పాలిచ్చే సమయంలో పాటించవలసిన నియమాలు విద్యార్థులు చిత్రపటాలతో చక్కగా వివరించటం జరిగింది. గర్భిణీ స్త్రీలకు ,బాలింతలకు ప్రోటీన్ పదార్థాలను విద్యార్థులచే అందించడం జరిగినది. అంగన్వాడి పిల్లలకు మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ,అంగన్వాడీ టీచర్, ఆయా ,బాలింతలు, గర్భిణీ స్త్రీలు విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## నగరంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీ



**అనంతపురం, ఆగస్టు 07 నవభూమి :** అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగ ర్యాలీని నగరంలోని డిఆర్డిఏ కార్యాలయం నుంచి నగరపాలక సంస్థ కార్యాలయం వరకు నిర్వహించారు. గురువారం జిల్లా పర్యాటక అధికారి నోడల్ అధికారి జయకుమార్ బాబు, మెప్మా పిడి విశ్వజ్యోతి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి, మెప్మా పిడి మాట్లాడుతూ అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలతో తిరంగ ర్యాలీలు నిర్వహించామన్నారు. జిల్లా అంతటా స్వయం సహాయక సంఘాలు తిరంగ మేళాను నిర్వహించడం జరిగిందన్నారు. తిరంగ రంగు థీమ్ వస్తువుల అమ్మకం, సెల్ఫీ బూత్‌ల ఏర్పాటు చేశామన్నారు. అనంతరం జిల్లా పర్యాటక అధికారి, డిఆర్డీఏ పిడి శైలజ, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నగరంలోని జేఎన్టీయూ రోడ్ లో మహిళా సమాఖ్య కార్యాలయం నుంచి జేఎన్టీయూ ఆడిటోరియం వరకు తిరంగ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.



## యువతకు ఉద్యోగ అవకాశాలు

# కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ



**అనంతపురం, ఆగస్టు 7 నవభూమి బ్యూరో :** రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వలక్ష్యమని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ చైర్మన్ మరియు డైరెక్టర్ శివ్ నారాయణ శర్మ తెలిపారు. గురువారం అనంతపురం జేఎన్టీయూ లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కేంద్రంలో బోర్డు సమావేశం నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా హబ్ ద్వారా చేపట్ట వలసిన పనులపై ముందస్తు ప్రణాళిక రూపొందించేందుకు సలహాలు,సూచనలుఇవ్వవలసిందిగా బోర్డు సభ్యులను కోరారు. అలాగే ఇన్నోవేషన్ హబ్ మరియు పారిశ్రామిక రంగ అభివృద్ధికి బోర్డ్ డైరెక్టర్లు తగినంతగా సహకరించాలని కోరారు.అనంతరం అజెండా మేరకు పలు అంశాలను చర్చించి ఆమోదించారు. అలాగే హబ్ – స్పోక్ సమావేశంలో ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నోవేషన్ సెంటర్ నిర్వహణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజికబాధ్యతకిందపారిశ్రామిక సంస్థల ద్వారా నిధులను సమకూర్చడంజరుగుతుందని తెలిపారు. స్కిల్స్ డెవలప్మెంట్ ఇన్నోవేషన్, స్టార్టప్స్, ఫెసిలిటేషన్ కేంద్రంగా ఈ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ యువతకు ఎంతగానో దోహద పడనున్నదన్నారు. ముఖ్యంగా యువతకుఆసక్తిఉన్నరంగాలలోసరైనదిశానిర్దేశంచేయడం,వారికితగినసాంకేతికపరిజ్ఞానాన్ని అందించడం ఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఇన్చార్జి కలెక్టర్ పేర్కొన్నారు. అంతేగాక సామాజిక వ్యాపారం, గ్రామీణ ఔత్సాహికమహిళాపారిశ్రామిక వాణిజ్య వేత్తలకు శిక్షణ ఈకేంద్రంలోనిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే స్టార్టప్లను ఏర్పాటు చేసి ఇందులో తయారీ సాంకేతిక వ్యవసాయ అనుబంధ రంగాలు, సోలార్ ఎనర్జీ ఇండస్ట్రీలలో ఎక్కువగా యువతకుఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉంటుందన్నారు. ఈ స్టార్టప్ నుండి నిర్దేశించినపెట్టుబడులు సమీకరిస్తూ మహిళలకు, యువతకు నైపుణ్యం కలిగిన వారికి ప్రాధాన్యం కల్పించడం జరుగుతుందన్నారు. స్టార్ట్ ప్ లతో రానున్న రోజుల్లో వేలాది ఉద్యోగాలను కల్పించాలని ప్రభుత్వంలక్ష్యంగాపెట్టుకున్నట్లు ఇంచార్జ్ కలెక్టర్ పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఒక స్టార్టప్ నెలకొల్పడం వల్ల ఈ హబ్ కీలక పాత్ర పోషిస్తుందని భావించాలన్నారు. ప్రస్తుతం శాశ్వతప్రాంగణంఅందుబాటులోకి వచ్చేంతవరకు మౌలిక వసతులు కల్పించేందుకు కార్యకలాపాలు పూర్తిస్థాయిలో ప్రారంభమయ్యేలా చూడడంపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ఇన్నోవేషన్ టాస్కోఫోర్స్ గా బోర్డ్ డైరెక్టర్లు సంపూర్ణసహకారాలుఅందించాలని కోరారు. ప్రస్తుతం పలు పారిశ్రామికవేత్తలద్వారాఆయా పరిశ్రమలు ప్రమోటర్లుగా సహకారాలుఅందించాలన్నారు. అంతకుముందు భవిష్యత్తు ప్రణాళికలో భాగంగా సీఈఓ తదితర ఉద్యోగ సిబ్బంది నియామకాలు, ఆర్థిక వనరుల సేకరణ, వ్యయ ఖర్చులు, ల్యాబ్ లు ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. అలాగే ఉమ్మడిజిల్లాలోఉన్నజేఎన్టీయూ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్నవిద్యార్థులకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పై అవగాహన కార్యక్రమాల చర్యలు తీసుకోవడంపై నిర్ణయించి సమావేశంలో ఆమోదించారు. ఈ కేంద్రంలో ఔత్సాహికపారిశ్రామికవేత్తలకు, కళాశాలల విద్యార్థులకు సలహాలు,సూచనలుఅందించేందుకు సచివాలయంసిబ్బందిని ఉపనియామకాలుచేసుకొని వారికి శిక్షణ ఇచ్చి ఇన్నోవేషన్ హబ్ పై అవగాహన కల్పించే విధంగా ఏర్పాటుచేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ బోర్డు డైరెక్టర్లు కనకారావు, పి. కె. మురుగన్( జె ఎన్ డబ్ల్యూ) అనంతపురం జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపల్ చెన్నారెడ్డి, కేంద్రీయ విశ్వవిద్యాలయం కివాడే, యోగేష్ ఇందివర్ (భారత్ ఫోర్జ్) నవీన్ శర్మ (రేమండ్) స్కిల్ డెవలప్మెంట్ నోడల్ అధికారి ప్రతాపరెడ్డి, కంపెనీ సెక్రటరీ వెంకటేష్ దబ్బర, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్, కియా ప్రతినిధి సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి

# ప్రభుత్వం ప్రత్యేక కృషి

- ◆ ఆత్మకూరులో అలఘునాథస్వామివారి కుంభాభిషేకంలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి దంపతులు
- ◆ స్వామివారి ఆశీసులతో ప్రజలు సంతోషంగా ఉండాలి





**ఆత్మకూరు,నవభూమి జూలై 7:** రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక కృషి చేస్తున్నారని ఆయన పాలనలో దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అలఘునాథ స్వామివారి మహా కుంభాభిషేకంలో వారు పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు, సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ఆలయ శిఖరానికి అభిషేకం చేసి... అలఘునాథస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణ మండపంలో జరిగిన శ్రీదేవి భూదేవి సమేత అలఘునాథ స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. దాదాపు 800 ఏళ్ల చరిత్ర ఉన్న శ్రీ అలఘునాథ స్వామిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. స్వామివారి పునఃప్రతిష్ట చేసి 12 ఏళ్లు అవుతున్న నేపథ్యంలో మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఆలయాల పవిత్రత, హిందూ ధర్మ రక్షణే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సీఎం చంద్రబాబు అన్ని మతాలకు ప్రాధాన్యత ఇస్తూ.. పాలన సాగిస్తున్నారని వివరించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15 నుంచి స్త్రీ శక్తి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నారని, ఇప్పటికే తల్లికివందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలను అమలు చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో అటు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే.. రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్న సీఎం చంద్రబాబుకి స్వామివారి ఆశీసులు అందాలని ఆయన ఆకాంక్షించారు.కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ... ఎంతో ఘన చరిత్ర ఉన్న అలఘునాథస్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో ఆలయం అభివృద్ధి చెందిందని వివరించారు. అలఘునాథ స్వామివారి ఆశీసులతో జిల్లాతో పాటు ఆత్మకూరు ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి దంపతులు, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, బిజెపి నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి , రాష్ట్ర టిడిపి మహిళా నాయకురాలు పులిమి శైలజ ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలిఅడుగు

**దెందులూరు ఆగస్టు 7 నవభూమి :** కార్యక్రమంలో భాగంగా దెందులూరు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో జరిగిన పర్యటనల్లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని , ఈ అంశంలో స్థానిక సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం పలువురు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వాన పత్రికలు అందించి, పుష్పగుచ్ఛలను అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి విచ్చేసిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనను వివరిస్తూ గ్రామాల్లో చేపట్టిన కార్యక్రమాల్లో ప్రజల నుంచి వచ్చిన పలు అంశాలపై వచ్చిన వినతులను సైతం సత్వరమే పరిష్కరించే లాగా ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, అదేవిధంగా ఆయా సమస్యలను బడ్జెట్ ఆధారిత సమస్యలను, వ్యక్తిగత సమస్యలను, ఆనారోగ్య సమస్యలను, మౌలిక సదుపాయాల కల్పన సమస్యలను, సాంకేతిక సమస్యలను పలు అంశాల వారీగా వాటిని పరిగణిస్తూ అంశాల వారీగా వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. అదే విధంగా గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరించే అంశంలో స్థానిక సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించినట్లు తెలిపారు.





## జిల్లా గ్రంథాలయంలో ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి వేడుకలు



**అనంతపురం ఆగస్టు 07 నవభూమి :** జాయింట్ కలెక్టర్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఇంచార్జ్ చైర్మన్ శివ నారాయణ శర్మ ఆదేశాల మేరకు జిల్లా గ్రంథాలయం సంస్థ జిల్లా కార్యదర్శి పి.రమ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయము అనంతపురం నగరంలో కేంద్ర గ్రంథాలయంలోగీతాంజలి సృష్టికర్త నోబెల్ బహుమతి అవార్డు గ్రహీత భారతదేశానికి జాతీయ గీతాన్ని అందించిన గొప్ప మహనీయుడు రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అరఅర్పించారు07/08/2025.తేదీన రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి కార్యక్రమం సందర్భముగా వారు రచించిన రచన పుస్తకములను పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది.రవీంద్రనాథ్ ఠాగూర్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు గ్రంథాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి లైబ్రరీయన్ పి. కమ్మన్న అసిస్టెంట్ లైబ్రరీ యన్ డి. గోవిందు, జూనియర్ అసిస్టెంట్ హెచ్. రామాంజనమ్మ గ్రంథాలయ సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్ పుట్టినరోజు వేడుకలు



**దెందులూరు ఆగస్టు 7 నవభూమి :** తెలుగుదేశం పార్టీ యువనేత, పోతునూరు శివారు ఉంద్రాజవరం టిడిపి యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్ జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగు యువత నియోజవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, పోతునూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు బొడ్డేటి మోహన్ బాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు, తెలుగు యువత నాయకుడు ఎర్నేటి పండు పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ యువ నేత ఉంద్రాజవరం యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్ జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పలువురు రాజకీయ ప్రముఖులు టిడిపి నాయకులు కార్యకర్తలు బాయి రాంప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉంద్రాజువరంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమానికి పనిచేస్తూనే పార్టీ నాయకులను కార్యకర్తలను కలుపుకుని ముందుకు వెళుతున్న యువనేతను పలువురు అభినందించారు

## ఆటవిక రాజ్యంలో ఉన్నట్లుగా ఉంది

### మేకపాటి విక్రమ్ రెడ్డి



**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 7:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ఆటవిక రాజ్యం నడుస్తోందనీ ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి తెలిపారు. వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలో టీడీపీ గుండాలు వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, నాయకుడు వేల్పుల రాము నేతలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓ శాసనమండలి సభ్యుడికి పోలిసుల నుండి కనీస రక్షణ లేకపోతే సామాన్యుడి పరిస్థితి ఏంటనీ ప్రశ్నించారు. ఎమ్మెల్సీకి పోలిసులు కనీస భద్రత కూడా కల్పించలేరా, జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అధికార పార్టీ భయాందోళనలకు గురిచేసి గెలవాలని చూస్తున్నారనీ ఆరోపించారు.ప్రజాస్వామ్యంలో వ్యక్తి స్వాతంత్ర్యాన్ని, ఎన్నికల స్వేచ్ఛను పొగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. జిల్లా పోలీసు అధికారులు విచారించి అక్రమ కేసు నమోదు చేసిన వారిని అరెస్ట్ చేసి నిజానిజాలు తేల్చాలని డిమాండ్ చేశారు.

## సిఎస్ వీడియో కాన్ఫరెన్స్‌తో పాల్గొన్న సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్



**అనంతపురం ఆగష్టు 07 నవభూమి:** స్వర్ణ ఆంధ్ర పి–4 ఫౌండేషన్, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు, ముఖ్యమైన ప్రాజెక్టులకు సంబంధించిన భూ సంబంధిత అంశాలు, జిల్లా స్థాయి లాజిస్టిక్ ప్రణాళికలు, జిల్లాల్లో పిపిపి విధానంలో ప్రాజెక్టులు, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, డాక్యుమెంట్ అప్లోడ్ ఏజెంట్ స్పేస్ తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంబంధిత శాఖల కార్యదర్శులు, రాష్ట్ర ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్, పరిశ్రమల శాఖ కార్యదర్శి డా.ఎన్. యువరాజ్,ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్,ఆర్థిక శాఖ కార్యదర్శి వినయ్ చంద్,ఏపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్,సిఇఓ ఎంఎస్ఎంఇ విశ్వ,ప్రణాళికా శాఖ జెఎస్ అనంత శంకర్ తదితరులతో కలిసి పాల్గొని జిల్లా కలెక్టర్లతో వర్చువల్ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేయగా శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ సిపిఓ విజయ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు, డిఎంహెచ్ఓ ఫిజియా బేగం, డిఆర్డిఎ పిడి నరసయ్య, డి ఐ సి జీఎం నాగరాజు, విద్యుత్ శాఖ యెస్ ఈ సంపత్, తదితర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

